క్లుప్తంగా

నేటి నుంచి 'ఆలేటి' ఉత్సవాలు ప్రారంభం



పాలకుర్తి: బమ్మెర గ్రామ పరిధిలోని ఆలేటి ఎల్లవ్వ జాతర ఉత్సవాలు ఈ నెల 13 నుంచి ప్రారంభమవుతాయని జాతర నిర్వాహకులు తెలిపారు. ఆదివారం ఆలయ ఉత్సవాల నిర్వాహకులు మాట్లాడుతూ 13న జాతర భోగి, 14న బండ్లు తిరుగుట, 15న బోనాలు ఉత్సవాలు జరుగుతాయి. ఈ ఉత్సవాల్లో మూడు మండలాల పరిధిలోని గ్రామాల వారు బోనాలు ఎత్తుకుని ఆలేటి ఎల్లవ్వ దర్శనం కోసం రానున్నారు. జాతరకు స్థానిక ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఝాన్సీరెడ్డి, మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, బీజేపీ ఇతర పార్టీలకు చెందిన నాయకులు హాజరుకానున్నారు.

నేడు గోదారంగనాథ స్వామి కల్యాణం

పాలకుర్తి టౌన్: మండలంలోని వల్మిడి సీతా రామచంద్రస్వామి ఆలయంలో సోమవారం ఉదయం 9 గంటలకు శ్రీగోదా రంగనాథ స్వామి వారి కల్యాణం, రామసత్యనారాయణ స్వామి వ్రతం నిర్వహించనున్నట్లు ఆలయ ఈఓ సల్వాది మోహన్‌బాబు తెలిపారు.

కల్యాణానికి ఏర్పాట్లు పూర్తి

చిల్పూరు: బుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో నేడు (సోమవారం) నిర్వహించే గోదా కల్యాణానికి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ఈఓ భాగం లక్ష్మిప్రసన్న, చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు తెలిపారు. ఉదయం అర్చకులు రవీందర్‌శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచార్యుల వేద మంత్రాల నడుమ నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్న అనంతరం మాట్లాడారు. కార్యక్రమంలో ధర్మకర్తలు రమేష్, బుచ్చయ్య, వెంకటేశ్వర్లు, నారాయణరెడ్డి, మూల సంపత్, యాదగిరి, పాల్గొన్నారు.

ఎల్‌ఓసీ అందజేత



పాలకుర్తి టౌన్ : అనారోగ్యంతో నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మండలంలోని తొర్రూరు గ్రామానికి చెందిన మాజీ పీఏసీఎస్ డైరెక్టర్ పులి ఆంజనేయులుగౌడ్ వైద్య ఖర్చులకు రూ. 5 లక్షల ఎల్‌ఓసీని ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి ఆది వారం కుటుంబ సభ్యులకు అందజేశారు. ఆమె వెంట కాంగ్రెస్ ఓబీసీ సెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ పులి గణేష్‌గౌడ్, ఆదర్శ్, హనుమయ్య, వెంకన్న ఉన్నారు.

వీర జవాన్‌కు సన్మానం



బచ్చన్నపేట : మండలంలోని ఇటుకాలపల్లికి చెందిన వీరజవాన్ బొడిగం తిరుమల్‌రెడ్డికి మండలంలోని పలువురు నాయకులు ఆదివారం ఘనంగా సన్మానించారు. దేశ సరిహద్దులో భద్రతా సేవలను అందించి పదవీ విరమణ పొందిన తిరుమల్‌రెడ్డి సేవలను కొనియాడారు. సన్మానించిన వారిలో మురళి, తిరుమల్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, వెంకటేష్‌గౌడ్, బాల్‌నర్సయ్య, మల్లేశం, మధు, రాజు ఉన్నారు.

బాల్య స్నేహితుల చేయూత

స్టేషన్‌ఘన్‌పూర్: ఘన్‌పూర్‌కు చెందిన అంగిడి ఎలేంద్ర ఇటీవల మృతి చెందగా ఆమెతో కలిసి పదో తరగతి చదివిన బాల్య స్నేహితులు మృతురాలి కుమార్తె వైష్ణవి పేరిట రూ.32 వేలు ఎఫ్‌డీ చేయించారు. ఈ సందర్భంగా సదరు ఎఫ్‌డీ పత్రాన్ని మృతురాలి కుటుంబానికి అందించారు.ఉపేందర్, చౌదరి, అశోక్, జలీల్‌పాషా, రవి, అనీల్, లక్ష్మణ్, శేఖర్ పాల్గొన్నారు.

రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి



స్టేషన్‌ఘన్‌పూర్: ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని స్టేషన్‌ఘన్‌పూర్ లయన్స్‌క్లబ్ అధ్యక్షుడు అంబటి కిషన్‌రాజ్ అన్నారు. ఘన్‌పూర్ లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో వరంగల్ రెడ్‌క్రాస్ సొసైటీ సహకారంతో స్థానిక లయన్‌భవన్‌లో ఆదివారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షుడు కిషన్‌రాజ్ మాట్లాడుతూ శిబిరంలో మొత్తం 50 మంది రక్తదానం చేశారన్నారు. కార్యక్రమంలో క్లబ్ బాధ్యులు ఎండీ.దస్తగిరి, మధుసూదన్, జీ.సంపత్, ఎస్.విజయ్‌కుమార్, ఎం. వెంకటేశ్వర్లు, పి.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కాల్వలోకి రైస్‌మిల్లు వ్యర్థాలు

- ఇష్టారాజ్యంగా పైపులైన్ మళ్లింపు
- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం

లింగాలఘణపురం : గోదావరి జలాలతో చెరువులు నింపే కాల్వలోకి రైస్‌మిల్లు నుంచి వచ్చే వ్యర్థాలు చేరే విధంగా మిల్లు నిర్వాహకులు పైపులైన్ వేశారు. దీంతో ఆ పిల్ల కాల్వ పూర్తి రైస్‌మిల్లు వ్యర్థాలతో నిండి దుర్వాసన వెదజల్లుతోంది. ఆ నీరు చెరువులు, పొలాల్లోకి చేరితే పంటలకు నష్టం జరిగే ప్రమాదం ఉందని రైతులు లబోదిబోమంటున్నారు. కొన్నేళ్లుగా జరుగుతున్నప్పటికీ నీటిపారుదల శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. దీంతో ఈనెల 8న అశ్వరావుపల్లి రిజర్వాయర్ ప్రధాన కాల్వనుంచి మండలంలోని చెరువులను నింపేందుకు ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రత్యేక చొరవ తీసుకొని నీటిని విడుదల చేయడంతో ఆ నీరు నెల్లుట్ల బైపాస్ వద్ద 16ఎల్ నుంచి మండల కేంద్రంలోని పాత చెరువు, పటేల్‌గూడెం, నవాబుపేట చెరువులు నిండాల్సి ఉంది. 16ఎల్ తూము నుంచి వచ్చే నీరు కాల్వలో ఒకవైపు ముళ్లచెట్లతో నిండిపోవడం, మరోవైపు అక్కడక్కడ బండరాళ్లు రావడంతో ఎత్తుగా ఉండి నీరు సరిగా రావడం లేదు. ఇదంతా ఒక భాగమైతే ఓ రైస్‌మిల్లు వ్యర్థాలన్నీ కాలువలోకి వదిలారు. అందుకు ప్రత్యేకపైపులైన్ ఏర్పాటు దర్జాగా ఏర్పాటు చేసి అందులోకి వ్యర్థాలను వదులుతున్నారు. కొన్నేళ్లుగా వ్యర్థాలు రావడంతో కాలువంతా నిండి కంపు కొడుతుంది. ఇదంతా జరుగుతున్నా నీటిపారుదల శాఖ అధికారులు చోద్యం చూస్తున్నారు.

కాల్వ మరమ్మతు



వ్యర్థాలతో నిండిన గోదావరి కాల్వ

గోదావరి జలాలతో చెరువులు నింపేందుకు జరుగుతున్న ప్రయత్నంలో భాగంగా 16ఎల్ కాల్వ పనులను సదరు కాంట్రాక్టర్ మరమ్మతులు మొదలుపెట్టారు. అక్కడక్కడ బండరాయి ఉండి ఎత్తుగా ఉన్న కాల్వలో ఆ బండరాయిని పేల్చేందుకు పనులు మొదలుపెట్టారు. ఆ పనులు పూర్తయితే కాల్వలో నీరు వచ్చి చెరువుల్లో చేరనుంది.



కాల్వలోకి ప్రత్యేక పైపులైన్ ఏర్పాటు చేసిన రైస్‌మిల్లు నిర్వాహకులు

పంటలకు నష్టం



గోదావరి జలాలతో చెరువులు నింపే కాల్వలో రైస్‌మిల్లు వ్యర్థాలు వదిలారు. ఆ నీరంతా పొలాలకు చేరితే పంటలకు నష్టం జరుగుతుంది. అధికారులు స్పందించి వ్యర్థాలు ముందుగా బయటకు పంపాలి. తర్వాత కాల్వలో గోదావరి నీటితో చెరువులు నింపాలి.

– జాగిల్లపురం ఉప్పలయ్య, రైతు లింగాలఘణపురం

చర్యలు తీసుకుంటాం

గోదావరి కాల్వలోకి రైస్‌మిల్లు వ్యర్థాలు పంపించిన నిర్వాహకులపై చర్యలు తీసుకుంటాం. ఈ విషయం ఇటీవల తమ దృష్టికి వచ్చింది. ఉన్నతాధికారులకు చెప్పి ముందుగా వ్యర్థాలను తొలగించాలని రైస్‌మిల్లు యజమానిని ఆదేశిస్తాం. వినకుంటే చర్యలు తీసుకుంటాం.

– లక్ష్మణ్, ఏఈ, నీటిపారుదల శాఖ

వివేకానంద ఆశయాలకనుగుణంగా పనిచేయాలి



స్టేషన్‌ఘన్‌పూర్ : మాట్లాడుతున్న ఏసీపీ భీమ్‌శర్మ

స్వామివివేకానంద ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని పలువురు వక్తలు అన్నారు. వివేకానంద జయంతి సందర్భంగా ఆదివారం కొడకండ్ల, రఘునాథపల్లి, పాలకుర్తి, నర్మెట, లింగాలఘణపురం మండల కేంద్రాల్లో వివేకానందుని విగ్రహానికి, చిత్ర పటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. – సాక్షి, నెట్‌వర్క్



జనగామ రూరల్ : వేడుకల్లో కేవీఎల్ఎన్‌రెడ్డి, నేతలు



కొడకండ్లలో..



రఘునాథపల్లిలో..



పాలకుర్తి : లక్ష్మీనారాయణపురంలో..



నర్మెట : స్వామివివేకానందుడి చిత్రపటం వద్ద ..

నేటి నుంచి బంజర మల్లన్న జాతర

- తరలిరానున్న భక్తులు
- ఏర్పాట్లు చేసిన జోగు బ్రదర్స్ కుటుంబం

దేవరుప్పుల : ఉమ్మడి నల్లగొండ, వరంగల్ జిల్లాలోని పలు మండలాల నుంచి వచ్చే భక్తులు కోర్కెలు తీర్చే కొమురెల్లి మల్లన్నను తలపించే బంజర మల్లన్న జాతర సోమవారం ప్రారంభం కానుంది. మండలంలోని పెద్దమడూరుకు చెందిన యాదవ సామాజిక జోగు బ్రదర్స్ ఉమ్మడి కుటుంబాల ఆధ్వర్యంలో పూర్వం నుంచి కొనసాగుతున్న జాతర ఏర్పాట్లు జోరుగా కొనసాగుతున్నాయి. చిన్న,పెద్ద మడూరు గ్రామ శివారు ఆనుకొని ఉన్న బంజర గ్రామ పరిధిలో పురాతన మల్లన్న ఆలయానికి నూతన రూపురేఖలతో తీర్చిదిద్దారు. ఆనవాయితీ ప్రకారం జోగు కుటుంబాలు భోగి పండుగ రోజు బోనాలు తెచ్చి సమర్పిస్తారు. సంక్రాంతి పండుగ రోజు ఎడ్లబండ్లను అలంకరించుకొని పెద్దఎత్తున భక్తులు చేరుకొని మొక్కులు చెల్లించుకుంటారు. జాతరలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకుకోకుండా ఎస్సై ఊర సృజన్‌కుమార్ పర్యవేక్షించారు.



బంజరలోని జోగు బ్రదర్స్ నిర్మించిన మల్లన్న ఆలయం

వ్యసనాలకు బానిస కావొద్దు

దేవరుప్పుల : వ్యసనాల బారిన పడి ఉజ్వల భవిష్యత్ ఉన్న యువత జీవితాన్ని విధ్వంసం చేసుకోవద్దని పలువురు వక్తలు సూచించారు. ఆదివారం మండలంలోని సీతారాంపురంలో గ్రామ హెల్త్, ఎడ్యుకేషన్ ట్రస్ట్ అధ్యక్షుడు అంబటి యాకన్న ఆధ్వర్యంలో జాతీయ యువత దినోత్సవాన్ని పురస్కరించుకొని డ్రగ్స్, గంజాయి, మద్యానికి వ్యతిరేకంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. స్థానిక శివాజీ, మహాత్మగాంధీ చౌరస్తా నుంచి బస్‌స్టేజీ సమీపంలోని దుర్గమాత ఆలయం వరకు భారీ ప్రదర్శన చేశారు. అనంతరం సంక్రాంతి పండుగను పురస్కరించుకొని క్రికెట్ క్రీడలను ఏఎస్సై సదానందం, గ్రామ పెద్దలు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ యువత వ్యసనాలకు దూరంగా ఉండి లక్ష్య సాధనకు కృషి చేయాలన్నారు. గ్రామాభివృద్ధి కోసం ట్రస్టు తోడ్పాటును అభినందించారు. తొలుత టాస్ గెలిచిన భాషిపాక సుధాకర్ టీం బ్యాటింగ్ ప్రారంభించింది. కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ అంబటి యాకన్న ,ప్రధాన కార్యదర్శి పగిడిపల్లి సతీష్, వైస్ చైర్మన్ పుప్పాల విష్ణు, హనుమాజీ, కార్యదర్శి పోరండ్ల మహేందర్, బాషిపాక సుధాకర్, ట్రస్ట్ బోర్డు సభ్యులు ,గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న పోలీసులు

ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు



మహిళలకు బహుమతులు అందజేస్తున్న ఆర్యవైశ్య మహాసభ నాయయకులు

జనగామ రూరల్ : సంక్రాంతి పండుగను పురస్కరించుకొని జిల్లా ఆర్యవైశ్య మహాసభ మహిళా సంఘం ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో గాయత్రి గార్డెన్‌లో ముగ్గుల పోటీలు నిర్వహించారు. మొత్తం 55 మంది హాజరయ్యారు. అనంతరం జిల్లా మహిళా సంఘం అధ్యక్షురాలు డాక్టర్ మాధంశెట్టి వరూధిని అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్యఅతిథిగా జనగామ జిల్లా అధ్యక్షుడు గంగిశెట్టి ప్రమోద్ కుమార్ విశిష్ట అతిథులుగా తెలంగాణ గ్రామీణ వికాస్ బ్యాంక్ మేనేజర్ చంద్రజ్యోతి, బీజేపీ ఫ్లోర్ లీడర్ మహంకాళి హరిచంద్ర గుప్త, చాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడు పోకల లింగయ్య, వాసవి కన్యకా పరమేశ్వరి ట్రస్ట్ చైర్మన్ పజ్జూరి గోపయ్య , వంగాల కల్యాణి మల్లారెడ్డి బహుమతుల ప్రదానం చేశారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గన్ను నరసింహులు, కోశాధికారి బేజిగం భిక్షపతి, రీజియన్ చైర్మన్ పడకండి రవీందర్, ఆంజనేయులు, ఉపాధ్యక్షులు రాములు,కిషోర్, వెంకట నారాయణ జిల్లా మహిళా కార్యవర్గం గంగిశెట్టి అనూజ, కోశాధికారి స్రవంతి, ఆర్గనైజింగ్ కార్యదర్శి రామారావు, నిర్మల, కళావతి పాల్గొన్నారు.

సాయికిరణ్‌కు ఘనసన్మానం



సన్మానం పొందుతున్న సాయికిరణ్

జనగామ రూరల్ : తెలంగాణ సాహితీ, సాహిత్య అకాడమీ సంయుక్త సౌజన్యంతో ప్రజాకవి అలిశెట్టి ప్రభాకర్ జయంతి వర్ధంతి సందర్భంగా ఆదివారం హైదరాబాద్ రవీంద్రభారతిలో అలిశెట్టి యాదిలో యువకవి సమ్మేళనం నిర్వహించారు. పట్టణానికి చెందిన సంగీత దర్శకుడు చిలుమోజు సాయికిరణ్ పాల్గొని 'దిక్కు తొచకున్నది' కవితా గానంతో పలువురిని ఆకట్టుకున్నాడు. ఈ సందర్భంగా తెలంగాణ సాహితీ రాష్ట్ర ఉపాధ్యక్షులు అనంతోజు మోహనకృష్ణ, అకాడమీ కార్యదర్శి నామోజు బాలచారి, కె.ఆనందచారి, ఎస్.కే సలీమ, ప్రముఖ కవి విమర్శకులు సూర్యప్రకాష్ ఆధ్వర్యంలో పుస్తకాన్ని బహూకరించి సన్మానం చేశారు.



ఆంజనేయులను సన్మానిస్తున్న విద్యానాథ్

మండల అధ్యక్షుడికి..

బచ్చన్నపేట : ఆర్ఎంపీ, పీఎంపీల సంఘం మండల అధ్యక్షుడు మండలంలోని పడమటికేశ్వాపూర్ గ్రామ వాసి బండారి ఆంజనేయులును ఆ గ్రామ ప్రజలు ఆదివారం ఘనంగా సన్మానించారు. అనంతరం కాంగ్రెస్ సీనియర్ నాయకుడు జంగిటి విద్యానాథ్ మాట్లాడుతూ ఆంజనేయులు ఆర్ఎంపీగా గ్రామంలో 20 ఏళ్లుగా అనేక సేవలను అందించారని గ్రామ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటున్నారని అన్నారు. కార్యక్రమంలో నాయకులు నిమ్మ సంజీవరెడ్డి, ప్రభాకర్, సంతోష్‌రెడ్డి, మహాదేవ్, నర్సింహయాదవ్, రాజు, సదానందం, నర్సింహులు, నరేష్ పలువురు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

జనగామ పట్టణంలోని ప్రెస్టెన్ పాఠశాల 1994–95 పదో తరగతి పూర్వవిద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఆదివారం ఘనంగా నిర్వహించారు. తరిగొప్పుల ప్రభుత్వ పాఠశాలలో 2005–06 బ్యాచ్, లింగాలఘణపురం ఉన్నత పాఠశాల 1999–2000 పదోతరగతి బ్యాచ్ విద్యార్థులు సిల్వర్ జూబ్లీ, దేవరుప్పుల మండలంలోని కడవెండి హైస్కూల్‌లో 2000–01 బ్యాచ్ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు. అలాగే రఘునాథపల్లి మండలంలోని ఖిలాషాపూర్ పాఠశాలకు చెందిన 2005–06 బ్యాచ్‌కు చెందిన విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమం చేపట్టారు. పాలకుర్తి పోతన జూనియర్ కళాశాలలో 2007–09 సంవత్సరంలో ఇంటర్మీడియట్ చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ముందుగా అన్ని పాఠశాలలు, కళాశాలలో చదువు నేర్పిన గురువులకు పాదాభివందనం చేసి, శాలువాలతో ఘనంగా సత్కరించారు. తాము చదువుకున్న కళాశాల, పాఠశాల అభివృద్ధి పనుల్లో భాగస్వాములవుతామని హామీ ఇచ్చారు. కార్యక్రమాల్లో పూర్వ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

– సాక్షి, నెట్‌వర్క్



జనగామ రూరల్ : పూర్వవిద్యార్థుల సమ్మేళనంలో ప్రెస్టెన్ పాఠశాల విద్యార్థులు



తరిగొప్పులలో..



లింగాలఘణపురం: ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యార్థులు



దేవరుప్పుల: కడవెండి హైస్కూల్‌లో..



రఘునాథపల్లి : ఖిలాషాపూర్‌లో..



పాలకుర్తి టౌన్: ఆత్మీయ సమ్మేళనంలో కళాశాల విద్యార్థులు

సంక్షిప్త సమాచారం

బీజేపీ బలోపేతానికి పాటుపడాలి

జఫర్‌గఢ్ : గ్రామస్థాయిలో బీజేపీని మరింత బలోపేతం చేసేందుకు పార్టీ కార్యకర్తలు చిత్తశుద్ధితో పాటుపడాలని బీజేపీ రాష్ట్ర నాయకుడు పెరుమాండ్ల వెంకటేశ్వర్లు కోరారు. మండలంలోని తమ్మడపల్లి (జి) గ్రామంలో పార్టీ కార్యకర్తలతో ప్రత్యేక సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలను అనుసరిస్తున్నట్లు తెలిపారు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజాసంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు ఎప్పటికప్పుడు వివరించాలన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలను దీటుగా ఎదుర్కొనేందుకు ఇప్పటి నుంచే కార్యకర్తలు సన్నద్ధం కావాలని పిలుపునిచ్చారు

రాష్ట్ర అధ్యక్షుడిని కలిసిన రవీందర్



చిల్పూరు : మండలంలోని కృష్ణాజీగూడెం గ్రామానికి చెందిన రాష్ట్ర నాటక సమాజాల సమాఖ్య జనగామ జిల్లా అధ్యక్షుడు అక్కెనపల్లి రవీందర్ హైదరాబాద్‌లోని రవీంద్రభారతిలో తెలంగాణ స మాజాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షుడు ఆకుల సదానందంను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అంతరించిపోతున్నా నా టకాలను ప్రస్తుత యువతకు తెలియజేయాలని అందుకు గ్రామాల్లో నాటక ప్రదర్శనలు చేపట్టాలని సూచించినట్లు రవీందర్ తెలిపారు.

క్రీడలతో స్నేహభావం పెంపొందుతుంది

జనగామ రూరల్ : క్రీడలతో యువతకు శారీరక, మానసికోల్లాసంతో పాటు స్నేహపూరిత వాతావరణం పెంపొందుతుందని కాంగ్రెస్ నాయకులు శ్రీరాం శ్రీనివాస్ అన్నారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఆదివారం 11 ,12 వ వార్డు యువకులకు మినీస్టేడియంలో కాంగ్రెస్ ఆధ్వర్యంలో క్రికెట్ పోటీలు ప్రారంభించారు. మొదటి బహుమతి రూ. 5 వేలు, రెండో బహుమతి రూ.2 వేలు అందించడం జరుగుతుందన్నారు. క్రికెట్ టోర్నీని 11వ, 12వ వార్డు అధ్యక్షులు వెంకటేష్, యుగేందర్ సహకారంతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

అనాథాశ్రమంలో అన్నదాన కార్యక్రమం



జఫర్‌గఢ్: మండలంలోని రేగడితండా గ్రామ శివారు టీబీతండా వద్ద ఉన్న మా ఇల్లు అనాథ ఆశ్రమంలో అనాథ పిల్లలకు బజ్జూరి సంతోష్‌కుమార్–రేవతి దంపతుల కుమారుడు జనకదత్త వర్ధంతిని పురస్కరించుకొని అతని జ్ఞాపకార్థం అన్నదాన కార్యక్రమాన్ని శనివారం రాత్రి నిర్వహించారు. ఆశ్రమ నిర్వాహకులు గాదె ఇన్నయ్య పుష్ప దంపతులు మాట్లాడుతూ చిన్న వయస్సులోనే జనకదత్త రోడ్డు ప్రమాదంలో మృత్యువాత పడడం బాధాకరమన్నారు.

మున్నూరుకాపు సంఘం కమిటీ ఎన్నిక

నర్మెట : మున్నూరుకాపు సంఘం గ్రామ అధ్యక్షుడిగా బావండ్ల శ్రీనివాస్ పటేల్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. హన్మంతాపూర్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన సమావేశంలో సంఘం నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షుడిగా మై దం శ్రీధర్ పటేల్, కార్యదర్శిగా జంగిటి నాగేశ్వర్ పటేల్, కోశాధికారిగా చల్లా వెంకటేశ్ పటేల్, ఆడిటర్‌గా బావండ్ల సంపత్ పటేల్, సలహాదారులుగా చల్లా రాంనర్సయ్య పటేల్, అంగడి ఆంజనేయులు పటేల్, వల్లాల లక్ష్మయ్య పటేల్, వల్లాల రవీంద్ర పటేల్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ప్రియాంకగాంధీ జన్మదిన వేడుకలు



జనగామ రూరల్: కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ జన్మదిన సందర్భంగా జిల్లా పార్టీ కార్యాలయంలో ఆదివారం మహిళా కాంగ్రెస్, పీసీసీ సభ్యులు చెంచారపు శ్రీనివాస్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు చెంచారపు బుచ్చిరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి కల్యాణి, టౌన్ అధ్యక్షురాలు అనిత, రాష్ట్ర కార్యదర్శి శ్రీలత, జయ పాల్గొన్నారు.

తరిగొప్పుల : కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వగలబోయిన యాదగిరి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు.

కొడకండ్ల : ఎన్ఎస్‌యూఐ పాలకుర్తి నియోజకవర్గ అధ్యక్షుడు హరగోపాల్‌గౌడ్ ఆధ్వర్యంలో మండలకేంద్రంలో ఘనంగా నిర్వహించారు.